క్లుప్తంగా

నేడు జిల్లా అధ్యక్షుడు రాక

కమలాపురం : స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి హాజరు కానున్నారని మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలో శుక్రవారం మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియదర్శన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు, రాణివనం, వినాయకనగర్, సుందరయ్యనగర్, ప్రొద్దుటూరు రోడ్డు ఎస్టేట్ ఏరియాలలో విద్యుత్ ఉండదన్నారు.

నేడు పౌర్ణమి వేడుకలు

వీరపునాయునిపల్లె : మండలంలోని పాలగిరి క్రాస్ వద్ద వెలసిన అవధూత కాశిరెడ్డినాయన ఆలయం, సంగాలపల్లెలోని శ్రీ శివకృష్ణ గోశాలలో శుక్రవారం పౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోశాలలో ఉదయం 9 గంటల నుంచి గోమాతలకు పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రికి కాశిరెడ్డి నాయన ఆలయంలో సాసవల చెన్నమ్మ కథ ఉంటుందని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.

నేటి నుంచి ఉపాధి గ్రామసభలు

సింహాద్రిపురం : ఈనెల 14వ తేదీ నుంచి ఈనెల 26వ తేదీవరకు ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహిస్తారని ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆయా తేదీలలో గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ఉపాధి హామీ పనులలో ఏవైనా సమస్యలుంటే గ్రామ సభ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల వారీగా సామాజిక తనిఖీల గ్రామసభలు పూర్తైన తర్వాత ఈనెల 27వ తేదీన ఓపెన్ ఫోరం ఉంటుందన్నారు.

రౌండ్ టేబుల్ సమీక్ష



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సుబ్బారెడ్డి

ఎర్రగుంట్ల : మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్ స్థలం సేకరణ కోసం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి రోడ్డు ఐసీఎల్ కాంపౌండ్ వంకు మధ్యన దాదాపు 3 ఎకరాలు బంజరు భూమి ఉందని దాన్ని డంపింగ్ యార్డు కోసం ఉపయోగించుకోవాలని సమావేశంలో అఖిల పక్షం పార్టీ నాయకులు సూచించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు జయరామకృష్ణారెడ్డి, బీసీ సంఘం మండల ప్రెసిడెంట్ గుడిపాటి నరసింహులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన



ప్రదర్శనలో దూడలను పరిశీలిస్తున్న వైద్యులు

ఎర్రగుంట్ల : మండలంలోని కర్చుకుంటపల్లెలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మునెయ్య మాట్లాడుతూ దూడ పుట్టిన 45 నిమిషాలలోపు జున్ను పాలు తాపుకోవాలన్నారు. పశు పాకలను ప్రతి నెల బ్లీచింగ్‌తో శుభ్ర పరుచుకోవాలని దూడలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. తర్వాత మేలు జాతి లక్షణాలను ఉన్న లేగదూడల యజమానులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, శరత్ కుమార్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

పర్యావరణంపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పర్యావరణం ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావంతో ప్రమాదకరంగా మారిందని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో కిరాణా షాపు యజమానులకు ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగుల వాడటం, నిషేదంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ హాజరై ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ వాడటంవలన మానవాళికి కలిగే దుష్ప్రభావాలు, పర్యావరణంపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

‘పది’ ఆరోగ్యానికి పరీక్షే



సాక్షి పేపర్ యాజమాన్యం ఇచ్చిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందిస్తున్న ఉపాధ్యాయులు(ఫైల్)



స్టడీ మెటీరియల్‌ను చూపుతున్న విద్యార్థులు(ఫైల్)

విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు చాలా కీలకమైనవి. మంచి కళాశాలలో సీటు సాధించాలంటే ఈ మార్కులు చాలా కీలకం. పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి ప్రారంభంకానున్నాయి. మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. ఉపాధ్యాయులు సైతం బోధనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో విద్యార్థులు తీసుకుంటున్న ఆహారం కీలకం. ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే పరీక్షల సమయంలో జబ్బుల బారిన పడే అవకాశం ఉంది.

- పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఒత్తిడి
- ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం
- నిద్ర, పౌష్టికాహారానికి ప్రాధాన్యత ముఖ్యం

సింహాద్రిపురం : విద్యార్థి దశలో పరీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఏడాదిపాటు చదివిన విద్యను చివరి మూడు గంటలు జరిగే పరీక్షల్లో చూపించాలి. రాసిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే తదుపరి చదువులు ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. టెన్త్ క్లాస్ విద్యార్థులు ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా సాక్షి పేపర్ యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏడాది అన్ని సబ్జెక్టుల వారిగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తూ వచ్చారు. ఈ ఏడాది ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసి ఉన్నారు. ఈనెల17వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని కొందరు, వెనుకబడిన విద్యార్థులు ఎలాగైనా పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించాలని మరికొందరు, మంచి మార్కులు సాధిస్తే తమకు నచ్చిన కాలేజీల్లో చేరవచ్చనే ఉద్దేశంతో ఆరోగ్యంపై శ్రద్ధ చూపకుండా రాత్రింబవళ్లు చదువుతున్నారు. దీనివల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పదో తరగతి మార్కులే కాదు విద్యార్థుల ఆరోగ్యానికి ఇది పరీక్షా సమయమే.

ప్రణాళికతో మంచి ఫలితాలు

పదో తరగతి పరీక్షలకు ఇప్పటికే హాల్ టికెట్లు జారీ అయ్యాయి. ప్రతి రోజూ సబ్జెక్టులపై గ్రాండ్ టెస్టు నిర్వహిస్తున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు చదువుతోపాటు యోగా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు ముందుకు సాగితే ఆనందంగా పరీక్ష రాయవచ్చు.

పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ ఎంతో కీలకం

సింహాద్రిపురం మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలల్లో 363 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఏడాది శ్రమ.. ఫలితానికి పరీక్షలే ప్రామాణికం అందుకే పరీక్షలు సమీపించేకొద్ది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పదో తరగతి పరీక్షలపై ప్రత్యే దృష్టి సారిస్తారు. పరీక్షలంటే కొందరు విద్యార్థులకు భయం, ఆందోళన వస్తుంటాయి. విద్యార్థులు అధిక సమయం చదవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం, నిద్ర పోకుండా చదవడంవల్ల మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. పరీక్షలంటే సాధారణమని, సామాజికమని చెబుతూ వైద్యులు విద్యార్థుల్లో మనోధైర్యం నింపుతున్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



శరీరం, మనస్సు ఒక దానికి కటి అవినా భావ సంబంధం కలిగి ఉంటాయి. మనం తీసుకునే ఆహారం ఈ రెండింటిని ప్రభావితం చేస్తుంది. పరీక్షల సమయంలో మానసికంగా, శరీరకంగా, ఆరోగ్యంగా ఉండాలి. పోషక విలువలున్న ఆహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో రోజు ఒక పండు, వారంలో రెండు రోజులు ఆకు కూరలు ఉండేలా చూసుకోవాలి. పరీక్షలు పూర్తయ్యేవరకు సాత్వికాహారం తీసుకుంటే మంచిది.

- డాక్టర్ ప్రత్యూష, కోరగుంటపల్లె పీహెచ్‌సీ, సింహాద్రిపురం

మాదక ద్రవ్యాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి

పులివెందుల టౌన్ : మాదక ద్రవ్యాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వ్యతిరేకత, సమాజంలో దాని ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి హాజరై మాదక ద్రవ్యాల వ్యసనానికి గల కారణాలు, ఆరోగ్య సమస్యలు, వ్యసనాన్ని ఎలా అధిగమించాలన్న వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జోజిరెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మెరుగైన జీవితాన్ని గడిపేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆంటోనిస్వామి, అధ్యాపకులు, ఈగల్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

మత్తు మందులు విక్రయిస్తే కేసులు

ముద్దనూరు : వైద్యుల అనుమతి లేకుండా మత్తు మందులు విక్రయిస్తే మెడికల్‌స్టోర్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని సీఐ దస్తగిరి తెలిపారు. గురువారం ఆయన మెడికల్‌స్టోర్ యజమానులతో సమావేశం నిర్వహించి మత్తుకు గురిచేసే ఎటువంటి మందులు విక్రయించినా నేరమని, నిబంధనలు ఉల్లంఘించకుండా నడుచుకోవాలని సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఈగల్ క్లబ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా నివారించడమే దీని ఉద్దేశమన్నారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, 8 మంది విద్యార్థులు వుంటారని ఎస్ఐ తెలిపారు.

జెడ్పీ ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎంగా శ్రీనివాసులు

వేంపల్లె : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా చెరుకూరి శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆర్‌జేడీ శామ్యూల్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులపై అదే పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ ఉపాధ్యాయుడు దాడి చేస్తున్న సమయంలో హెచ్‌ఎం నారాయణమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విద్యాశాఖ అధికారులు ఆమెను సస్పెండ్ చేశారు.

ఈ నేపథ్యంలో బాలికల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పీజీటీ ఉపాధ్యాయుడు చెరుకూరి శ్రీనువాసులును హెచ్‌ఎంగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక నుంచి చెరుకూరి శ్రీనివాసులుకు హెచ్‌ఎంగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

నేడు సమావేశం

లింగాల : మండల స్పెషలాఫీసర్ శుక్రవారం లింగాల ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పీ4 సర్వే, వర్క్‌ఫ్రం హోం వంటి తదితర సర్వేలపై అధికారులతో చర్చించనున్నారన్నారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ సమావేశానికి తగిన నివేదికలతో హాజరు కావాలని ఎంపీడీఓ ఆదేశాలు జారీ చేశారు.

కమలాపురం నియోజకవర్గ మండల పార్టీ కమిటీల ఎంపిక

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలోని మండల పార్టీల కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

చెన్నూరు మండల కమిటీ..

ఉపాధ్యక్షులుగా సి.నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ప్రదీప్‌రెడ్డి, సిద్ధవటం హరి, వై.మోహన్‌రెడ్డి, అబ్దుల్ రబ్, సెక్రటరీలుగా టి.చంద్ర యాదవ్, కమలాకర్‌రెడ్డి, ఎ.అజయ్‌భాస్కర్‌రెడ్డి, టి.రవీంద్రారెడ్డి, సుబ్బారెడ్డి (ఆర్ఎస్ఆర్), సభ్యులుగా ఎం.రమేష్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివ, జిలానీ, రామాంజనేయులు, బి.రామ్మోహన్‌రెడ్డి, సంజీవ్, కర్ణయాదవ్, కాల్వ కొండారెడ్డి, బి.నాగయ్య, ఎ.పెద్దపుల్లయ్య, ఎల్.బాబు, బాలవీరమ్మ, కుమారరాజు, ఎస్.వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, బి.వెంకట సుబ్బయ్య, డి.జగన్నాథం, ఎస్.సురేష్, ఆర్.కొండారెడ్డిలను నియమించారు.

చింతకొమ్మదిన్నె..

ఉపాధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, నాగ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పి.పెంచల్ రెడ్డి, జి.ఓబుల్ రెడ్డి, డి.వెంకట రెడ్డి, కళాయాదవ్, సెక్రటరీలుగా సి.లక్ష్మి రెడ్డి, ఎ.వెంకటయ్య, బి.ఓబుల్ రెడ్డి, జి.సుబ్బరామి రెడ్డి, కె.రామచంద్ర, సభ్యులుగా వై.రాసు సుబ్బా రెడ్డి, ఎస్.అశోక్ కుమార్ రెడ్డి, బి.రామాంజనేయులు రెడ్డి, బి.సుబ్బారెడ్డి, జి.నరేంద్రా రెడ్డి, బి.విశ్వనాథ రెడ్డి, జి.వెంకట రెడ్డి, బి.నీలకంఠా రెడ్డి, ఓ.వెంకట రమణ, ఎన్.నాగరాజులను నియమించారు.

కమలాపురం..

ఉపాధ్యక్షులుగా నాగరాజు ఆచారి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా శివకుమార్‌రెడ్డి, వి.మల్లికార్జునరెడ్డి, సురేష్ దాసరి, ఆంజనేయులు రెడ్డి, కార్యదర్శులుగా వెంకట సుబ్బారెడ్డి, వి.పత్రాప్‌రెడ్డి, చంద్రపాల్, ఓబుల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎస్, సభ్యులుగా విజయభాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, అబ్దుల్ షుకూర్, జి.రామకృష్ణారెడ్డి, చంటి, తిరుపాల్, చంద్ర, మురళీమోహన్‌రెడ్డి, శివరాం, మల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, విజయేంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఓబుల్ రామాంజనేయ రెడ్డి, ఎం.నారపురెడ్డిను నియమించారు.

పెండ్లిమర్రి ..

ఉపాధ్యక్షులుగా కె.నాగేంద్రా రెడ్డి, అమర్‌నాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జి.మోహన్ రెడ్డి, ఎస్.కృష్ణా రెడ్డి, కె.రామ్మోహన్ రెడ్డి, ఎం.భాస్కర్ రెడ్డి, సెక్రటరీలుగా సి.నాగిరెడ్డి, ఎం.గౌరీశంకర్ రెడ్డి, ఇ.లక్ష్మిరెడ్డి, ఎం.శివ యాదవ్, సుబ్బరామిరెడ్డి, సభ్యులుగా ఎ.సుబ్బారెడ్డి, ధనుంజయ రెడ్డి, రవీంద్రా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కె.రవీంద్రా రెడ్డి, సాయిప్రసాద్ రెడ్డి, ఎం.రవీంద్రా రెడ్డి, హుసేన్, వి.రవీంద్రా రెడ్డి, హుసేనయ్య, మదన్ కుమార్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలను నియమించారు.

వల్లూరు...

ఉపాధ్యక్షులుగా ఎస్.నాగిరెడ్డి, ఎం.వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఓవీ సుబ్బారెడ్డి, జి.వెంకట సుబ్బారెడ్డి, జి.నాగసుబ్బారెడ్డి, సి.నాదర్‌షావలీ, కార్యదర్శులుగా ఎ.గంగయ్య, ఎస్.శశిధర్‌రెడ్డి, కె.హరికేశవ రెడ్డి, కె.వెంకట్రామి రెడ్డి, సి.ఓబుల్ రెడ్డి, సభ్యులుగా ఎస్.శ్రీనివాసులు, వై.నాగేంద్ర, టి.రాజశేఖర్, ఎస్.కృష్ణారెడ్డి, బి.కరుణాకర్, సి.నారాయణరెడ్డి, ఎం.బుజ్జిబాబు, బి.చంద్రశేఖర్, పి.విశ్వనాథరెడ్డి, పి.లోకేశ్వర్‌రెడ్డి, పి.రఘురామయ్య, వి.వెంకటరాజ, ఎస్.మహబూబ్‌బాష, ఎల్.మునీంద్రారెడ్డి, డి.రాజలను నియమించారు.

వీరపునాయునిపల్లె ..

ఉపాధ్యక్షులుగా శేఖర్‌రెడ్డి, వెంకట్రామి రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాసులురెడ్డి, రామచంద్రారెడ్డి, ఎన్.నాగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శులుగా జి.సుబ్బారెడ్డి, ఎస్.శివసుమన్‌కుమార్ రెడ్డి, ఎల్.రాజమ్మ, రాఘవ, వీరయ్య, సభ్యులుగా ఎస్.నరేష్‌కుమార్‌రెడ్డి, ఎన్‌పీ శంభురెడ్డి, రామాంజనేయ రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, కె.పుల్లారెడ్డి, ఎస్.సురేంద్రయాదవ్, ఎన్.గోవిందరెడ్డి, విజయ్, ఐ.శంకర్ రెడ్డి, ఎన్.శివసంధ్య, బాదుల్లా, ఎస్.శంకర్‌రెడ్డి, ఎస్.వీరభద్రారెడ్డి, బి.ప్రసాద్‌రెడ్డి, గంగిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కె.మస్తాన్‌రెడ్డి, పి.నాగిరెడ్డి, ఎం.వెంకట రెడ్డి, ఎ.రామాంజనేయరెడ్డి, ఎన్.శంభురెడ్డి, కె.బయపురెడ్డి, వీర నాగిరెడ్డి, ఆంజనేయరెడ్డి, రామాంజనేయులు, గంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, కె.సుదర్శన్‌రెడ్డి, కె.లక్షుమ్మ, గంగయ్య, సి.లక్ష్మయ్య, నానిరెడ్డి, వై.రామచంద్రా రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, మురళీధర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, మహేష్‌రెడ్డి, గంగాధర్, మహేష్, శ్రీనివాసులు రెడ్డి, ఎల్వీ ప్రతాప్‌రెడ్డి, ఎల్.వాసుదేవరెడ్డి, చైతన్య రెడ్డి, శివారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, ఎన్.సుధాకర్‌రెడ్డి, జి.శ్రీనివాసులురెడ్డిలను నియమించారు.

హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ద్వారా విద్యార్థికి చేయూత



విద్యార్థి సురేంద్ర తండ్రి శౌలు రాజుకు నగదును అందిస్తున్న ట్రిపుల్‌ఐటీ ఏఓ రవికుమార్, విద్యార్థులు

వేంపల్లె : ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ సీఎస్ఈ విభాగంలో రెండవ సంవత్సరం చదువుతున్న సురేంద్ర అనే విద్యార్థి ఆరోగ్యం కోసం విద్యార్థి తండ్రి శౌలురాజుకు ఏఓ డాక్టర్ రవికుమార్ చేతులమీదుగా రూ.6.02 లక్షలను అందజేశారు. ట్రిపుల్‌ఐటీలో పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన సురేంద్ర ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే సురేంద్రకు బ్లడ్ బోన్ క్యాన్సర్ వ్యాధి రావడంతో వేలూరు సీఎంసీ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నాడు. విద్యార్థి తండ్రి నిరుపేద రైతు కావడంతో తన కొడుకును కాపాడుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దీంతో ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లోని హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సహాయం కోరగా రూ.5,02,226, అలాగే ఇతర క్యాంపస్‌ల నుండి దాదాపు లక్ష రూపాయలు సేకరించారు. సేకరించిన మొత్తం రూ.6,02,226ల నగదును విద్యార్థి తండ్రికి గురువారం క్యాంపస్‌లో అందజేశారు. దాతలు విద్యార్థి సురేంద్రకు సహకరించి ప్రాణాలు కాపాడాలని ఏఓ కోరారు. కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ రమేష్ బాబు, కైలాస్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మవ్యాధుల వైద్య నిపుణరాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం, మాగురు, అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు వైద్య పరీక్షలు అందిస్తారన్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వడ్లతల ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్ధములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు తదితర అనేక సమస్యలకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

జులై నాటికి ఉచితంగా నర్సరీ మొక్కలు



నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుల్లాయిబాబు

చింతకొమ్మదిన్నె : మండలంలోని పెద్దకాంపల్లి పంచాయతీ మద్దిమడుగు వద్ద ఉపాధి హామీ పథకం నిధులతో అటవీశాఖ సిబ్బంది ద్వారా 50 రకాల చెట్లకు సంబంధించిన సుమారు ఐదు లక్షల మొక్కలు నర్సరిలో పెంపకం చేపట్టినట్లు ఎంపీడీఓ కుల్లాయిబాబు తెలిపారు. గురువారం ఆయన నర్సరీని తనిఖీ చేసి సిబ్బందికి వందశాతం మొక్కలు బ్రతికేటట్లుగా పెంపకం చేయాలని కోరారు. జులై నాటికి అటవీ నర్సరీలోని ఈ మొక్కలు అందుబాటులోకి వచ్చి ప్రజలకు, రైతులకు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

ముందస్తు హోలీ సంబరాలు



రంగులు చల్లుకుంటున్న విద్యార్థినులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. హోలీని పురస్కరించుకుని విద్యార్థినులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హోలీ పండుగ విద్యార్థుల్లో ఏకతాభావాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.బాలనారాయణ, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.